# ఎ క్లాస్ డెత్

వై. రుక్మిణీదేవి

ముప్పై ఆరో కార్లోంచి కన్సోలెన్స్ పార్టీని మూడో ఫ్లోర్లోని రూమ్ నెంబర్ ట్వెంటీఫోర్‌లోకి జేరేసి యివతలికొచ్చాడు డ్రైవర్ ఆనంద్.

అతని గుండెలోతుల్లోంచి యాభై ఒకటోసారి భారంగా వెలవడింది దీర్ఘమైన నిట్టూర్పు!


ఉదయం ఏడున్నర ప్రాంతంలో సోమేష్‌బాబు దంపతులను మొట్టమొదట ఓదార్చటానికి దిగిన జాబ్‌ని పైకి తీసుకువెళ్తూండగా ఆనంద్ మనసుపొరలను దాటుకుంటూ వెలువడింది ఒక దీర్ఘమైన నిట్టూర్పు!

అప్పటినుంచి ఏవరేజ్‌న పదినిమిషాలకోసారి అతని గుండె అంచుల్ని దాటి పైకి వస్తూనే వుందది.

లిఫ్ట్ ఎంగేజ్‌లో వుండటంతో వుసూరుమంటూ ఒక్కొక్కమెట్టే దిగసాగాడు ఆనంద్.

బాబయ్యగారి మరణం మరీ యింత క్లాస్‌గా రూపుదిద్దు





కుంటుందని అతను కలలో కూడా అనుకోలేదు.

కోటీశ్వరుడైన ఆయన కేన్సర్‌తో తీసుకుంటూ మూడంతస్థుల తన భవనం ఔట్‌హౌస్‌లో ఒక్క తను తప్ప మరెవరూ పలకరించేవాళ్లు కూడా లేని నికృష్ట జీవితం గడిపారని ఈ ఓదార్చటానికొచ్చేవాళ్లలో ఏ ఒక్కరికైనా తెలిసి వుంటుందా?

కొడుకూ, కోడలు అనుమతి లేకుండా తన బాంక్ బాలెన్స్ అయిదు లక్షలూ అనాథశరణాలయానికి డొనేషన్‌గా యిచ్చిన నేరానికి ఆయన కారాగారవాసంకంటే కఠినమైన శిక్ష అనుభవించారని ఈ వస్తూన్న జనాలలో ఎవరికైనా తెలుసా!

''సోమేష్ బాబుగారి నాన్నగారెక్కడున్నారు?'' మెట్లమీదుగా తనకెదురు నడిచివస్తూన్న ఒక నడివయసాయనకి ''మూడో ఫ్లోర్, ఇరవై నాలుగో రూమ్'' అని చెప్పి తన మానాన తను మెట్లు దిగి వచ్చి వరండాలో వున్న బెంచిమీద కూర్చున్నాడు.

ఆయన ప్రాణం తెల్లవారు జామున మూడూ అయిదు నిమిషాలకు ఆయన తన చేతులమీద వుండగానే పోయింది.

''బాబయ్యగారికలేరు'' అని తెలియగానే బావురుమని ఏడ్చేశాడతను. వెర్రిలా అలా ఏడుస్తూ దాదాపు పావుగంట ఆయన శవాన్ని చేతుల మీదుగా పెట్టుకుని అలానే వుండిపోయాడు.

ఆ తర్వాత తేరుకుని ఆయన తలను చేతుల మీదినుంచి దిండుమీదకు దింపి లేచివెళ్లి చాపతెచ్చి నేలమీద పరిచి బాబయ్యగారి బాడీని అతి ప్రయత్నమ్మీద చాపమీదికి చేర్చాడు.

ఆయన కాళ్ల బొటనవేళ్లను రెంటినీ కలిపి చేర్చి పురికొసతో కట్టి అలమార్లో వున్న ప్రమిదల్లోంచి ఒక ప్రమిదతోమి శుభ్రంగా కడిగి, తుడిచి దాంట్లో దేవుడి దగ్గరి సీసాలోని నువ్వులనూనె నింపి అయిదు వత్తుల్ని ఒక వత్తిగా జమచేసి ప్రమదలో వేసి బాబయ్యగారి తలాపున బియ్యం కుప్పగా పోసి ప్రమిదను ఆ కుప్పపైన వుంచి జ్యోతిని వెలిగించాడు.

కిటికీలోంచి దూసుకొచ్చిన గాలి తెరకు ఆ జ్యోతి అటూ యిటూ కదులుతూంటే బాబయ్యగారి ఆత్మ దాంట్లో వున్నట్లనిపించి జ్యోతికి భక్తిగా నమస్కరించాడు.

''ఆత్మకు చావులేదురా ఆనంద్'' అన్న బాబయ్యగారి మాటలు చెవుల్లో ప్రతిధ్వనించాయాక్షణంలో.

చింతలో జారిపోతూన్న గుండెను కూడదీసుకుని పెట్టె పక్కన పడేసి వుంచిన సెల్‌ఫోన్ అందుకుని సోమేష్ బాబుగారు చెప్పిన నెంబరు నొక్కాడు.

ఫోన్ ఎత్తిన సోమేష్ బాబుగారితో ''అయ్యా!... బాబయ్యగారు... పోయారయ్యా'' అని చెప్పాడు పుట్టెడు దుఃఖంతో.

''పోయారా?... షిట్!.... ఎలా పోయారు?'' చీకాగ్గా అడిగారు సోమేష్‌బాబుగారు.

''నిన్నటినుంచీ కొంచెం... జ్వరంగా వుంటే... మందులవీ ... వేశానయ్యా... ''

''ఏవిటా సణుగుడు? సరీగా చెప్పలేవా?'' అవతలినుంచి గద్దింపు. గతుక్కుమన్న తను గొంతు స్వాధీనంలోకి తెచ్చుకుని '' ఏనా.... జ్వరం తగ్గలేదండయ్యా.... నిన్నటి నుంచీ ఏమీ యిమడలేదు... నాలుగైదువాంతులయ్యాయి. రాత్రి వున్నట్లుండి గురకలాగొచ్చిందయ్యా.... అప్పుడే పెద్ద రక్తపువాంతి అయ్యి... కళ్లు తేలిపోయినయ్యయ్యా...''

''చాలు. ఇక ఆపు హిస్టరీ.... ఇరవై నిమిషాల్లో పవన్ నర్సింగ్ హోం వాళ్లు అంబులెన్స్ తెస్తారు. నాన్నగారి వెంట అంబులెన్సులో నువ్వు గూడా హాస్పిటల్‌కి వెళ్లు'' ఆజ్ఞాపించినట్లు అన్నారు సోమేష్‌బాబు.

''బాబయ్యగారికింకా హాస్పిటల్ ఎందుకయ్యా? ఆయన ... వూపిరి ఆగిపోయిందిగా...'' విషాదంతో గొంతు పూడుకుపోతూండగా చెప్పాడు.

''ఆయన వూపిరిపోవటం విషయం చెప్పటానికి నువ్వేమన్నా డాక్టరువా? వాళ్లొచ్చి తీసుకెళ్తారు. వెనుక నువ్వెళ్లు'' ఫోన్ పెట్టేశాడు సోమేష్‌బాబు.

తనకూ సందేహం రాగా బాబయ్యగారి దగ్గరకెళ్లి పరీక్షగా చూశాడు.

ఊహూఁ!.... ఆయనలో ప్రాణం లేదు.

నీరసంగా వెళ్లి కుండలో నీళ్లు ఒక గ్లాసు ముంచుకుతాగి ధారాపాతంగా కారుతున్న కన్నీళ్లను చొక్కా అంచుతో తుడుచుకుంటూ వచ్చి బాబయ్యగారి తలవేపు వున్న భగవద్గీత తీసి చాప పక్కనే చతికిలబడి ప్రతిరోజూ ఉదయం ఆయన భక్తిగా పఠించే శ్లోకాలను గద్గదమైపోయిన గొంతుతో చదవసాగాడు.

చివరి రెండు శ్లోకాలు చదువుతూండగా అంబులెన్సు వాళ్లు బిలబిలమంటూ లోపలికొచ్చేశారు.

గీత చదువుతూన్న ఆనంద్‌ని వెర్రివాణ్ణి చూసినట్లు చూసి ''ఆయనగారి కప్పుడే ప్రాణం బోయినట్టు ఏర్పాట్లన్నీ జేసేశావేంటీ? నువ్వొక్కడివే వున్నావేంటి యింట్లో లే...లే... ఈయన్నాస్పత్రికి జేరెయ్యాల'' అంటూ చిటికెలో బాబయ్యగారి దేహాన్ని స్ట్రెచర్ మీదకు జేర్చేసి నిముషాల మీద అంబులెన్సులోకి జేర్చేశారు.

నివ్వెరపోతూ నిలబడిపోయిన ఆనంద్ చప్పున తేరుకుని ఔట్‌హౌస్‌లోంచి బయటకొచ్చి గుమ్మం తలుపుకు తాళంపెట్టి పరుగులాంటి నడకతో వెళ్లి అంబులెన్స్‌లో ఎక్కికూర్చున్నాడు.

అంబులెన్స్ హాస్పిటల్‌కి జేరగానే బాబయ్యగారిని అతి జాగ్రత్తగా హాస్పిటల్ నాలుగో ఫ్లోర్‌లోని ఇన్టెన్సివ్ కేర్ యూనిట్‌లోకి తీసుకెళ్లారు. ఆ తర్వాత రెండుగంటలసేపు బాబయ్యగార్ని చూసే అవకాశమే లేకపోయింది అతనకి.

ఆ రెండు గంటలూ హాస్పిటల్‌కి వచ్చేవాళ్లనీ, పోయేవాళ్లనీ చూస్తూ హడావిడిగా తిరిగే నర్సుల్నీ డాక్టర్లనీ పరిశీలిస్తూ పీకుతూన్న కాళ్లను అదుపులోకి తెచ్చుకుంటూ చేదుమందు తింటూన్నట్లు గడిపేశాడు.

తెలతెలవారుతూండగా ఒక నర్సువచ్చి ''రమేష్‌బాబుగారి తాలూకు వాళ్లు మీరేనాండీ?'' అని అడిగింది.

''ఆ. నేనే'' అన్నాడు ముక్తసరిగా.

''సారీ అండీ. హి ఈజ్ నోమోర్'' అన్నది విచారంగా.

''హాట్స్ ఆఫ్ టు యువర్ డ్రామా?'' మనసులో అనుకుంటూ పైకి నిర్లిప్తంగా వెర్రి నవ్వొకటి నవ్వాడు.

ఆ నవ్వు చూసి అతనికి మనస్థిమితం

## నోటి దుర్వాసన నుంచి విముక్తి

శారీరక రుగ్మతల కారణంగా కొందరికి నోరు దుర్వాసన వస్తే, మరికొందరికి నోటిని సరిగ్గా శుభ్రపరుచుకోక పోవడం మూలంగా దుర్గంధం వస్తుంది. చెడువాసన ఎవరిది వారికి తెలియకపోయినా ఎదుటివారికి చాలా ఇబ్బందిని కల్గిస్తుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి పొందాలంటే.... ఈ విధంగా చేసి చూడండి.

- కరక్కాయ పెచ్చులు, కాచు కలిపి మజ్జిగతో నూరి కుంకుడు గింజలంత ఉండలను చేయాలి. రోజుకి ఒకటి లేక రెండు ఉండలను నోట్లో ఉంచుకుంటే 40 రోజులలో నోటి దుర్గంధం తగ్గిపోతుంది.
- లవంగం లేక ఇలాచీ వంటి సుగంధ ద్రవ్యాలను నోటిలో వుంచుకుంటే దుర్వాసన రాదు.
- తాంబూలం వేసుకున్నా నోటి దుర్గంధం తగ్గుతుంది.
- వేప పుల్లతో దంతాలను శుభ్రపరుచుకుంటే నోటి దుర్వాసన రాదు.
- చూయింగ్ గమ్‌ను నమలడం వల్ల నోటి కండరాలకు మంచి ఎక్సర్‌సైజ్ ఏర్పడుతుంది. నోటి దుర్వాసన కూడా పోతుంది.

తప్పిందేమోనని అనుమానం వేసింది వార్త తెచ్చిన నర్స్‌కి.

''రమేష్ బాబుగార్ని థర్డ్ ఫ్లోర్ రూం నెంబర్ ట్వంటీ ఫోర్‌కి షిఫ్ట్ చేశారు. మీరెళ్లి చూడొచ్చు'' అన్నది.

''చూద్దాంలెండి'' నిరాసక్తంగా అన్నాడు ఆనంద్.

''మీరు రమేష్ బాబుగారికేమౌతారు?'' కుతూహలంగా అడిగింది నర్స్.

ఆనంద్ చిన్నగా నవ్వి అన్నాడు ''నేనాయన ఆత్మబంధువుని''

''ఈ పిచ్చిమొహంతో నాకేంటి?'' అన్నట్లు అక్కణ్ణుంచి కదిలి వెళ్లిపోయింది నర్స్.

***

ఏడవుతూండగా హాస్పిటల్‌కి వచ్చారు సోమేష్‌బాబు దంపతులు.

వాళ్లను చూడగానే దుఃఖం పొర్లుకొచ్చింది ఆనంద్‌కి.

కన్నీళ్లు ఆగకుండా బుగ్గలమీదికి జారుతూండగా కార్లోంచి దిగి యివతలికొస్తూన్న ఆ దంపతులకెదురువెళ్లాడు.

కత్తివాటుకు నెత్తురు చుక్క రానట్లుగా పాలిపోయివున్నాయి వాళ్లిద్దరి మొహాలు.

''ఎక్కడున్నారు నాన్నగారు?'' వణుకుతూన్న గొంతుతో అడిగాడు సోమేష్‌బాబు.

''పైనున్నారు... ట్రీట్‌మెంట్ పన్జేయలేదు'' పేలవంగా అన్నాడు ఆనంద్.

''నువ్వు ముందే ఆయన్ని హాస్పిటల్‌కి తీసుకు రావాల్సింది?'' అన్నాడు ఆనంద్ వెంట నడుస్తూ.

సోమేష్‌బాబు మాటలు విని చప్పున వెనుదిరిగి చూశాడు ఆనంద్.

''ఆయనగారికిక హాస్పిటలూ వద్దు. అధ్వాన్నమూ వద్దు'' అనే సోమేష్‌బాబుగారేనా ఈ మాటలంటున్నది?

''నిముషాల మీద ముంచుకొచ్చిందయ్యా బాబయ్యగారికి. నేనేం చెయ్యలేకపోయాను'' ఏదో తోచిన మాట అన్నాడు.

''మేం వెళ్లేప్పుడు బాగానే వున్నారు మరి'' సోమేష్‌బాబుగారి అర్ధాంగి సుమంగళి అన్నది.

'భయంకరమైన స్టేజికి చేరుకున్న కాన్సర్‌తో తీసుకుంటూన్న ఆయన బాగా వున్నారట!' ఆనంద్ ఆమె మాట విననట్లే వూరుకున్నాడు.

లిఫ్ట్ దిగి ముగ్గురూ ఇరవై నాలుగో నెంబర్ రూం వేపు నడిచారు.

అక్కడ బెడ్‌మీద బొమ్మలా పడుకోబెట్టబడి వున్నాడు బాబయ్యగారు.

ఆయన్ను చూసి మళ్లీ బావురుమంటానన్న భయంతో గుమ్మం దగ్గరే నిలబడిపోయాడు తను.

''నా...న్నా!'' చేత్తో ముఖాన్ని కప్పుకుని ఏడ్చాడు సోమేష్‌బాబు. సుమంగళి నోటికి చెంగడ్డం పెట్టుకుని వెక్కటం సాగించింది.

వార్డ్‌బాయ్ వాళ్లిద్దరికీ కుర్చీలు తెచ్చివేశాడు.

''సారీరా, సోమేష్! నాన్నగార్ని దక్కించుకోలేకపోయాం'' చింతగా అంటూ వచ్చాడు డాక్టర్ నరేంద్ర.

''ఏం పెర్ఫార్మెన్సూ? వీళ్లకి పద్మశ్రీ యివ్వొచ్చు'' అనిపించింది తనకు.

మరో పావుగంటలో కార్లమీదా, స్కూటర్లమీదా ఓదార్పు బృందాలరాక మొదలయింది. వాళ్లలో ఒకళ్లు టి.వి. కవరేజ్ క్కూడా ఏర్పాటు చేసుకొచ్చారు.

''పాపం! పెద్దాయన చాలా పెద్దమనసు గలవాడయ్యా. ఎలా పోయారు?''

ఒకాయన అడుగుతూంటే ఒళ్లు మండుకొచ్చి ''పెద్దాయన కాబట్టి'' అనబోయి తమాయించుకుని ''రక్తపువాంతులయ్యాయి'' అన్నాడు క్లుప్తంగా.

''పాపం! సోమేష్ బాబుకి పెద్దదిక్కు లేకుండా పోయింది. ఆయన సలహా తీసుకోందే ఏ పనీచేసేవారు కాదట ఆయన!''

''వైద్యానికేం లోటుంటుంది ఆయనకి? ఆ మాయరోగం అంతే... మనిషిని మాయం చేసేస్తుంది.''

''మొన్న తండ్రిపేరున అయిదులక్షల విరాళం యిచ్చారట.'' దిగివస్తూ ఆవిడ అంటున్న మాటలు ''ఆ సుమంగళమ్మ ఈవిడగారి చెవిలో పువ్వెట్టినట్టుంది'' అనుకున్నాడు.

''మనిషి బాగా కుంగిపోయి ఎలా పీక్కుపోయారో చూడండి సోమేష్‌బాబుగారు! పుట్టెడు దుఃఖం ఆయన్ని కుంగతీసేసింది.''

ఎవరో అన్నదానికి ''అవునవును'' అంటూ నలుగురైదుగురు వంతపాడుతూంటే ''అసలు విషయం ఈ పిచ్చి మొహాలకేం తెల్సు'' బెంచీమీద యిబ్బందిగా కదులుతూ అనుకున్నాడు ఆనంద్.

ఆ క్షణంలో ఆనంద్ మనసంతా ఆవేశం చోటు చేసుకోగా రోడ్డు పక్కన శవాన్ని పెట్టుకుని అడుక్కుంటూన్న ఒక అభాగ్యుడు మనఃఫలకంపై మెదిలాడు.

'వాడు డబ్బుకోసం అంగలార్చితే కోటీశ్వరు డైన సోమేష్‌బాబు పరువూ, ప్రతిష్ఠా నిల్పుకోవటం కోసం ఈ డ్రామా సాగిస్తున్నారు!' పళ్లు బిగించి, మొహం చిట్లించి మౌనంగా అనుకున్నాడు.

''రాజాలాగా బతికారు. రాజాలాగా వెళ్లిపోయారు. మారాజైపోయార్లెండి.''

''మనిషి అంత బాధ తీసినట్లే అన్పించటం లేదు. పువ్వులా వున్నారు చూశారా?''

ఇలా రకరకాల కామెంట్లు వింటూ 'ఇక్కడి నాటకానికి తెరెప్పుడు పడ్తుందో'' అనుకున్నాడు ఉసూరుమంటూ.

రాత్రి నిద్రలేదు. ఉదయం నుంచీ కడుపు ఖాళీగా వుండటంతో దేవినట్లయి కడుపులో తిప్పటం మొదలుపెట్టింది. కళ్లు కూడా తిరిగి నట్లయి బెంచీ వెనుకనున్న గోడకు చేరబడి కళ్లు మూసుకున్నాడు.

'బాబయ్యగారు తను తిన్నా, తినలేకపోయినా ఠంచనుగా ఏడింటికి ఆయన ముందు పెట్టుకుని టిఫిన్ తినకపోతే వూరుకునేవారు కాదు. ఇప్పుడు.... ఇప్పుడు తనను పట్టించుకునే వాళ్లెవరు?' ఆనంద్ గుండెలోంచి దుఃఖం గుబగుబ పొంగి కళ్లలోకి చిమ్మి రెప్పల అంచుల్ని తడిపింది.

అతను కళ్లు తెరిచేప్పటికి బాబయ్యగార్ని కిందికి తీసుకొస్తున్నారు.

చప్పున లేచి వెళ్లి ఆవరణలో వున్న అంబులెన్స్ దగ్గరకు నడిచాడు.

బాబయ్యగారి దేహాన్ని అంబులెన్సులో పెట్టగానే ఎవరూ చెప్పకుండానే అంబులెన్స్‌లోకి ఎక్కి కూర్చున్నాడు.

విషాదంగా కారెక్కుతూన్న సోమేష్‌బాబు గార్నీ, విచారంగా వీడ్కోలిస్తూన్న ఛీఫ్ డాక్టరు గారినీ చూసి 'హాస్పిటల్ డ్రామా ముగింపు కొచ్చింది. ఇక యింటి దగ్గర డ్రామా వుంది' అను కున్నాడు ఆనంద్.

***

అంబులెన్స్ యింటికి చేరుకున్నాక గూర్ఖా తెరిచిన గేట్లోంచి గబగబా లోపలికెళ్లి ఔట్‌హౌస్‌వేపు నడుస్తూ ఆనంద్‌తో ''అక్కడ గాదు. బాబయ్యగార్నిక్కడ పడుకోబెట్టించు'' అని చెప్పాడు. అప్పుడే యింట్లోకి జేరుకున్న బంధువర్గంలోంచి ఒకాయన.


ఏదో అనబోయిన ఆనంద్‌ని ''చెప్పినట్టు చేయవయ్యా'' అని ఈసడించాడు.

దాదాపు ఏడెనిమిది నెలల తర్వాత నిర్జీవమైన బాబయ్యగారి దేహం హాల్లోకి కొనిపోబడింది.

అక్కడ ఒక చిన్న సైజు వేదికమీద ఆయన శవాన్ని వుంచి తెల్లటి పట్టుదుప్పటి నిలువెల్లా కప్పారు.

బంధుమిత్రులంతా ఒక్కొక్కరే వచ్చి ఆయన మెడలో పూలహారాలు వేసి పాదాలకు భక్తిగా

## బ్యాడ్ న్యూస్



శంకర్రావ్ సెల్ మోగింది.

''హలో నేనయ్యా, మీ ఫ్యామిలీ డాక్టర్‌ని. నీకోసం రెండు బ్యాడ్‌న్యూస్‌లున్నాయి'' అన్నాడు.

''చెప్పండి డాక్టర్'' అన్నాడు కంగారుగా శంకరయ్య.

**''నీ టెస్ట్ రిపోర్టుల్లో నువ్వు 24 గంటలు మించి బతకవని తేలింది.''**

''ఇంకో బ్యాడ్ న్యూస్ ఏమిటి డాక్టర్‌గారూ''

''ఈ విషయం చెబుదామని నిన్నమొన్నటి నుంచి ట్రై చేస్తూనే వున్నా నీ సెల్ ఆఫ్‌లోనే వుంది.''

ప్రణమిల్లసాగారు.

ఆనంద్ పరుగులాంటి నడకతో ఔట్‌హౌస్ దగ్గరకెళ్లి తాళం తీసి లోపలికెళ్లి కన్నీరు కమ్ముకుంటూన్న కళ్లతో చుట్టూ ఒకసారి చూశాడు.

బాబయ్యగారు లేని మంచం బోసిగా బావురుమంటూన్నట్లు అన్పించింది.

ఆయన ప్రాణం పోగానే తల దగ్గర తను వెలిగించిన జ్యోతి బియ్యం కుప్పమీద అలా నిశ్చలంగా వెలుగుతూనే వున్నది. కానీ ప్రమిదలో నూనె చాలా వరకు తగ్గిపోయింది. చప్పున వెళ్లి అలమార్లో నూనె సీసా తెచ్చి ప్రమిదలో వంచాడు.

మంచమ్మీద బాబయ్యగారి టవల్‌ను చుట్టగా చుట్టి అరచేతిలో పెట్టుకుని దానిపైన వెలుగుతూన్న ప్రమిదను వుంచి గాలివాటుకు రెండో అరచేయి అడ్డంపెట్టి అతి జాగ్రత్తగా దాన్ని హాల్లో బాబయ్యగార్ని వుంచిన చోటుకు తెచ్చి తలాపిన వుంచాడు.

''కాస్త ఆగవయ్యా బాబూ! ఈ యింట్లో పెత్తనమంతా నువ్వే వెలిగించేస్తున్నావేమిటి? ఇందాక ఈసడించినాయన మొహం గంటుపెట్టుకుని ఆనంద్‌కేసి గుర్రుగా చూస్తూ అన్నాడు.

ఆయన మాటలకు ఒళ్లంతా కారం రాసుకున్నట్లు అన్పించినా కిక్కురుమనలేదు ఆనంద్.

''అమ్మా! సుమంగళీ! ఓ వెండి పళ్లెం పట్రాయిలా'' అటువేపు వెళ్తూన్న సుమంగళిని కేకేసి చెప్పాడు.

సుమంగళి కొన్ని నిముషాల్లో మెరుస్తూన్న వెండిపళ్లెం పట్టుకొచ్చింది.

''చూడు ఆ ప్రమిదను పళ్లెంలో వుంచు. ఆ దీపం యింటి కోడలే వుంచాలి'' సుమంగళికి పురమాయించాడు.

సుమంగళి ఆ ప్రమిదను పళ్లెంలో వుంచటానికి తిప్పలు పడ్తూండగా ఆనందే దాన్ని పళ్లెంలో అమర్చి భక్తిగా బాబయ్యగారికి వందనం చేశాడు.

ఆ తర్వాత గొంతు ఆర్చుకుపోతూంటే మళ్లీ ఔట్‌హౌస్‌కెళ్లి మంచినీళ్లు తాగి వద్దామని హాలు దాటి యివతలికొస్తూండగా మరొకాయన వచ్చి ఆనంద్ చేతిలో మూడొందలుంచి రెండు పెద్ద స్టీలు కేన్‌లు అందించి ''అమ్మగారు హోటల్‌కెళ్లి యిడ్లీ పట్టుకురమ్మన్నారు'' అని చెప్పాడు.

'ఈ బూటకపు నాటకాలన్నీ చూసుకుంటూ యిక్కడుండటం కంటే హోటల్‌కి పోతేనే నయం' అనుకుంటూ వెంటనే బైటపడి హోటల్ దారి పట్టాడు.

హోటల్‌కెళ్లి అరవైప్లేట్ల యిడ్లీ పాకింగ్‌కి ఆర్డరు చేసి తన్నెళ్లి ఒక మూలగా కూర్చుని బేరర్‌తో ఒక ప్లేటు యిడ్లీ, కాఫీ తెప్పించుకుని కడుపు తిప్పటాన్ని అదుపులో పెట్టుకునే ప్రయత్నంగా వాటిని లోపలికి పంపాడు.

అప్పుడు గుర్రుమంటూన్న పేగులు కాస్తంత కుదుటపడ్డాయి.

ఆ టేబిల్ ముందు కుర్చీలోనే కునుకులాంటిది ఆవహించిందతణ్ణి.



## యాడ్ ప్రపంచంలో ఫరాఖాన్

*హ్యూండై కంపెనీ గెట్జ్ అనీ... కొత్త కారు మార్కెట్‌లోకి తెస్తోంది. యాడ్ ఫిలిం బాధ్యత షారూక్‌ఖాన్‌కు అప్పగించింది. ఈ మధ్యనే షూటింగ్ పూర్తయింది. విశేషం ఏమిటంటే ఈ యాడ్ ఫిలింకు డైరెక్టర్ ఫరాఖాన్. జింగిల్ తయారుచేసింది అనూమాలిక్. ఇరవై ఏడేళ్లుగా సినిమా ప్రపంచంలో వుంటున్నా అనూమాలిక్‌కు జింగిల్ తయారీ అనుభవం లేదు. యాడ్ అద్భుతంగా వచ్చిందని ఫరా, అనూ కూడా చెబుతున్నారు. వెనక మై హూ నా అంటూ షారూక్ వుండనేవున్నాడుగా... నిజానికి ఆర్థికంగా అతనికి సినిమాలకన్నా ఈ యాడ్ ఫిలింసే బావుంటున్నాయి.*

ఆ కునుకులో కల! బాబయ్యగారు గాలిలో ఆకాశంవేపు సాగిపోతూ ''నువ్వింక వెళ్లిపోరా ఆనంద్. వీళ్ల మధ్య వుండొద్దు! వుండొద్దు!! వుండొద్దు!!!'' అని ఎలుగెత్తి చెప్తున్నట్లు?

''ఇడ్లీ రెడీ సార్!'' బేరర్ వచ్చి గట్టిగా వేసిన కేకకు చప్పున మెలకువొచ్చి ఉలిక్కిపడి లేచాడు.

తల విదిలించి చుట్టూ చూసి జేబులోంచి డబ్బులు తీసి కౌంటర్ దగ్గర కట్టేసి రెండు కేన్లూ పుచ్చుకుని హోటల్ నుంచి బయల్దేరాడు.

* * *

అప్పటికి బాబయ్యగారి మృతదేహాన్ని వైభవంగా పూలహారాలతో, పసుపు, కుంకుమలతో బ్రహ్మాండంగా అలంకరించి పాడెమీద పెట్టి కట్టేశారు.

బేండ్ వాళ్లు విషాదపూరితమైన ఫేర్‌వెల్ గీతాన్ని వాయిస్తున్నారు. పురోహితులు జోరుగా మంత్రాలు వల్లించేస్తున్నారు.

గబగబా వెళ్లి కేన్‌లను యింట్లో పెట్టేసి వచ్చి అందరితో పాటు పాడెచుట్టూ మూడు సార్లు తిరిగి బరువెక్కిన గుండెతో బాబయ్యగారికి అంతిమ నమస్కారం చేసుకున్నాడు.

గోవిందా!.... గోవిందా!.... నారాయణా!.... నారాయణా...

తనకు అవకాశం యివ్వరేమోనన్న ఆరాటంతో చప్పున ఒక కొమ్ము దగ్గరకొచ్చి భుజానికి ఎత్తేసుకున్నాడు.

యాభై గజాల దూరంలో రోడ్డు చివర నిలిపివున్న అంబులెన్స్‌లో బాబయ్యగారి మృతదేహాన్ని వుంచారు.

ఈసారి అంబులెన్స్‌లో సోమేష్‌బాబు.... తదితర ఆత్మీయులూ ఎక్కటంతో ఆనంద్ బయటే వుండిపోయాడు.

''ఆనంద్!.... వాళ్లను కార్లో అక్కడికి తీసుకురా'' అని పురమాయించాడు సోమేష్‌బాబు.

సరేనన్నట్లు తలూపి వెనక్కిచూశాడు.

అక్కడ తనను ఈసడించి పారేసిన మనిషీ, యింకా నలుగురైదుగురు నిలబడి వున్నారు.

అంబులెన్స్ సాగిపోగానే వచ్చి కార్‌డోర్ తెరిచాడు. బిలబిలమంటూ వాళ్లంతా వచ్చి కార్లో సర్దుకు కూర్చున్నారు.

తనూ ఎక్కి డ్రైవింగ్ సీట్లో కూర్చుని కారు స్టార్ట్ చేశాడు.

* * *

ట్రాఫిక్ బందవటంతో యిరవైనిమిషాల్లో స్మశానానికి చేరుకోవలసిన కారు గంటదాటాకా చేరుకుంది.

విసుక్కుంటూ అందరూ దిగి లోపలికి నడిచారు.

కారును పక్కకు తీసి తాళం వేసి అప్పటికే జ్వాలలెగుస్తూన్న చితికేసి వెళ్లి అక్కడ పడివున్న చిన్న గంధం చెక్కను అపురూపంగా చేతిలోకి తీసుకుని భక్తిగా చితిపై వుంచి చేతులు జోడించాడు.

ముద్దకర్పూరం, గంధం చెక్కలు అగరు వత్తులపొడి వీటన్నిటితో రగులుతూ నాలుకలు చాస్తున్న జ్వాలలనుంచి ఎగుస్తోన్న పొగ బాబయ్యగారి మనసులాగే పరిమళ భరితంగా వుంది.

ఆ పరిమళాన్ని వుద్వేగపూరితంగా గుండెలనిండా పీల్చుకున్నాడు ఆనంద్. కార్యక్రమమంతా పూర్తయ్యాక ఆనంద్ కోసం చూసిన సోమేష్‌బాబుకు అతనెక్కడా కన్పించలేదు.

''ఇదుగోండి. మీకిమ్మని డ్రైవర్ ఈ తాళం యిచ్చాడు!'' హాజరయిన బంధువులలో ఒకాయన సోమేష్ బాబు చేతికి కారు తాళం అందించాడు.

★